# చివరికి ఇంతవరకు ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మనోహరాబాద్, మే 6. సిరి న్యూస్.**

రైతుల నుండి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో గత పక్షాన క్రితం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ భుజంగరావు పరిశీలించారు. రైతు నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాల రిజిస్టర్లను పరిశీలించారు. ఓపి ఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని వారు సూచించారు. అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. వారి వెంట సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

# పాలన చేతగాకపోతే సీఎం పదవి నుంచి తప్పుకో : ఆంజనేయులు

**మెదక్ , మే 06 సిరి న్యూస్**



: పాలన చేతగాని ముఖ్యమంత్రితో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతుందని బీఆర్ఎస్ మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనే యులు అన్నారు. మంగళవారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసింది, ఎక్కడా నయాపైసా నమ్మడం లేదు, నేనేమి చేయాలని మూరపుమాటాలు మాట్లాడటం సీఎం రేవంత్‌రెడ్డికే దక్కింద న్నారు. రేవంత్‌రెడ్డిమాటలతో రాష్ట్రం పరువు పోయిందన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా కేసీఆర్ నిలిపితే రేవంతర్‌రెడ్డి తెలంగాణ పరువు పోయేలా మాట్లాడటం ఏంటని ప్రశ్నిం చారు. పాలన చేతగాక పోతే ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాల న్నారు.ఎన్నికలమెనిఫేస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగస్తులు పీఆర్సీ, డీఏలు అడిగితే వారిని విలన్లుగా చిత్రికరించిమాట్లాడం సీఎంకు తగదన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలా మాట్లాడటం లేద‌న్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని రేవంత్‌రెడ్డి చేతులెత్తేయడం దారుణమన్నారు. రేవంత్‌రెడ్డికి పాలన చేతగాక పోతే తక్షణమే ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో నోట్ల రద్దు, రెండేళ్లు కరోనాతో ప్రపంచమే కొట్టుమిట్టాడుతూ నయాపైసా పుట్టని అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో తెలివి తేటలతో సంపదను సృష్టించి రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నత స్థాయిలో నడిపిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు.సంపదను సృష్టిస్తాం.. ప్రజలకు పంచుతాం.. కేసీఆర్ కంటే గొప్ప పాలన అందిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఇచ్చిన హామిలనే నేరవేర్చలేక పోయిందన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించక పోవడం రేవంత్‌రెడ్డికే చెల్లిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరో పదేళ్లు వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి మాటాలు రాష్ట్ర భవిష్యత కు శాపంలా మారినట్లు పేర్కొన్నారు.

# వరి కొయ్యలను కలియదున్నితేనే పంటలకు మేలు

## – వ్యవసాయ అధికారి యాదగిరి

**నార్సింగి, మే 6 సిరి న్యూస్ :**

పంట వ్యర్థాలు దహనం చేయడం వల్ల భూ సారానికి, రైతులకు నష్టం కలుగుతుందని మండలవ్యవసాయ అధికారి మెంగనియాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో యాదగిరి మాట్లాడుతూ మండల పరిధిలో దాదాపు 90 నుంచి 95 శాతం కోతలు పూర్తి అయ్యాయని తెలిపారు. కోతల అనంతరం పొలాల్లో మిగిలి పోయే వరి కొయ్య లను కాల్చడంకంటే కలియ దున్నడం వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూమిలోని పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులు , వాన పాములు చని పోతాయని, పై పొరలో ఉండే సేంద్రియ కర్బన పదార్థాలు దెబ్బతింటాయని అందువల్ల పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని వివరించారు. కాల్చడానికి బదులు వరికొయ్యలను నీటిలో కలియ దున్నడంవల్ల పంటలోనీటి నిలువ సామర్థ్యం పెరిగి, సేంద్రియ కర్బన పదార్థాలు పెరుగుతాయని, నత్రజని, భాస్ఫరం, పొటాష్ వంటి స్థూల, సూక్ష్మ పోషకాలు పంటకు అంది దిగుబడి పెరుగుతుందని అన్నారు. పంట వ్యర్థాలు త్వరగా కుళ్లడానికి రైతులు 40 - 50 కేజీల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 15 కేజీల యూరియా లేదంటే మార్కెట్ లో లభ్యమయ్యే వేస్ట్ డికంపోజ్ ద్రావణాన్ని చల్లుకుని,




రోటివేటర్ తో గాని లేదా కల్టివేటర్ తో కలియ దున్నితే సూక్ష్మ జీవులు, వాన పాముల సంతతి పెరిగి పంట దిగుబడికి దోహద పడతాయని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చి వేసి నట్లయితే పంటకు నష్టం తో పాటు వాయు కాలుష్యం పెరిగి రైతుల, ఇతరుల ఆరోగ్యం, పర్యావరణం దెబ్బ తింటుందని, కావున రైతులు వ్యర్థాలను కాల్చ వద్దని కోరారు.

# పేకాట స్థావరంపై పోలీసుల రైడ్ ఏడుగురు అరెస్ట్

**జహీరాబాద్ , మే 06 సిరి న్యూస్ః**



పేకాట స్థావరంపై పోలీసులు రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు. జహీరాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం సూచన మేరకు జహీరాబాద్ మండలంలోని హొతి-కే గ్రామ శివారులోని ఇటుకల బట్టి ప్రక్కన గల ఖాళీ స్థలంలోని వేపచెట్టు కింద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో డి.సుజిత్ ప్రొబేషనరీ ఎస్ఐ ఆధ్వర్యంలో రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.నిందితులను కిష్టాపురం అశోక్ (బాగారెడ్డిపల్లి), ఉప్పరి రాములు (కాంతారెడ్డి కాలనీ, జహీరాబాద్), మహ్మద్ గౌస్ (ఖాన్మెల, జహీరాబాద్), గడ్డమీది మోహన్ (డిడ్గి, జహీరాబాద్), పాషామియా, (కాంతారెడ్డి కాలనీ, జహీరాబాద్), గణపురం నర్సిములు (గోపన్‌పల్లి, మొగుడంపల్లి), మహమ్మద్ ఖాసిం (రాంనగర్, జహీరాబాద్) గా గుర్తించారు. వారి వద్ద నుండి రూ.7,140 నగదు, 6 మోటార్ సైకిళ్లు, 7 మొబైలు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం..కార్మికులు, సిబ్బంది లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

**జిన్నారం, మే 6 సిరి న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా బొల్లారం పారిశ్రామికవాడలోని మైలాన్ పరిశ్రమ ఆర్అండ్‌డీ సెంటర్‌లో మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది అగ్ని ప్రమా దాన్ని గుర్తించి యాజమాన్యానికి సమాచారం అందించారు. నాలుగో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగి నట్లు గుర్తించారు. అగ్నిమాపక సిబ్బందిసహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు.తెల్లవారుజామున సంఘటన జరగడంతో ఆసమయంలో కార్మికులు, సిబ్బంది లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఘటనా స్థలాన్ని సీఐ రవీందర్ రెడ్డి సందర్శించారు. అగ్నిప్రమాదంలో ల్యాబ్‌లోని పలు పరికరాలు కాలి బూడిదయ్యాయి. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో బొల్లారం పారిశ్రామికవాడ ఒకసారిగా ఉలికిపడింది.